క్లుప్తంగా

80 మందికి వైద్య పరీక్షలు



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

ఆమదాలవలస: పట్టణంలోని ప్రభుత్వ సాంఘిక సంక్షేమ బలికల వసతి గృహంలో నిస్వార్థ సామాజిక సేవ (కర్మ యోగ) అనే కార్యక్రమంలో భాగంగా సోమవారం జాన్సన్ అండ్ జాన్సన్ మెడికల్ డివైజెస్ జోనల్ మేనేజర్ భద్రగిరి నిర్మల్‌కుమార్ ఆధ్వర్వంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. 80 మంది బాలికలకు వైద్య పరీక్షలు చేసి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వసతిగృహాధికారి కె.నలిని కుమారి, దంత వైద్య నిపుణుడు బి.ప్రవీణ్‌కుమార్, జనరల్ వైద్యుడు సాయికిరణ్, గైనకాలజిస్ట్ అనిత, ఆప్తాలమిక్ సుధీర్, పలువురు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధి పనుల పరిశీలన



వేతనదారులకు సూచనలిస్తున్న డ్వామా పీడీ చిట్టిరాజు

మెళియాపుట్టి: ఉపాధి హామీ పనులు బాధ్యతతో చేయాలని డ్వామా పీడీ జి.వి.చిట్టి రాజు అన్నారు. మండలంలోని పట్టుపురం గ్రామంలో చిట్లిన చెరువు జరుగుతున్న ఉపాధి హామీ పనులను సోమవారం పరిశీలించారు. పని ప్రదేశంలో వేతనదారులకు నీరు, నీడ అందుబాటులో ఉండేలా సిబ్బంది జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఏపీఓ రవి, ఈసీ ఆదినారాయణ రెడ్డి, టెక్నికల్ అసిస్టెంట్ తిరుపతి, క్షేత్ర సహాయకుడు భాస్కరరావు, మేట్లు ఉన్నారు.

సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు



సత్యనారాయణ స్వామి వ్రతాల్లో పాల్గొన్న భక్తులు

ఆమదాలవలస: పట్టణంలోని మున్సిపల్ కాంప్లెక్స్ ఆవరణలో గల విజయగణపతి ఆలయ ప్రాంగణలో తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ధర్మప్రచార పరిషత్ ఆధ్వర్యంలో సోమవారం సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించారు. భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. పరిషత్ ఆర్గనైజర్ ఎం.లలితామణి, ఆలయ కమిటీ సభ్యులు బగాది భాస్కరరావు, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు



ఊంజల్ సేవ నిర్వహిస్తున్న గురుస్వామి

సారవకోట: మండలంలోని కోదడ్డపనస గ్రామంలో గల స్వయంభూ అయ్యప్ప స్వామి ఆలయంలో సోమవారం ఉత్తర నక్షత్ర పూజ చేశారు. బల్యపల్లి సుబ్బారావు గురుస్వామి ఆధ్వర్యంలో గణపతి హోమం, ప్రత్యేక పూజలు, స్వామి వారి ఉత్సవ విగ్రహానికి ఊంజల్ సేవ నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో భక్తులకు అన్నసమారాధన ఏర్పాటు చేశారు.

భగవద్గీత పారాయణం చేయాలి



ఆధ్యాత్మిక ప్రవచనాలు చేస్తున్న రామ్మోహనరావు

సారవకోట: మానవుడు నిత్య జీవితంలో ఎదుర్కొంటున్న ప్రతీ సమస్యకు భగవద్గీతలో పరిష్కారం దొరుకుతుందని భాగవత్ గీత ప్రవచనకారులు కంచుమోజు రామోహనరావు అన్నారు. పౌర్ణమి పురస్కరించుకుని కిన్నెరవాడలోని పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో అర్చకులు కొరపాక సిద్దయ్య స్వామి ఆధ్వర్యంలో సోమవారం సత్సంగం కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఒక్కరూ భగవద్గీత పారాయణం చేయాలన్నారు. గొలివి మోహనరావు ఆధ్యాత్మిక ప్రవచనాలు చేశారు. ఆ గ్రామానికి చెందిన పలువురి భక్తుల ఆధ్వర్యంలో అన్న సంతర్పణ కార్యక్రమం ఏర్పాటు చేశారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తం

సరుబుజ్జిలి: సీజనల్‌గా వ్యాపిస్తున్న వ్యాధుల పట్ల వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి బి.సంతోష్‌కుమార్ తెలిపారు. మండలంలోని మతలబుపేట, తెలికిపెంట గ్రామాల్లో సోమవారం క్షేత్రస్థాయిలో పర్యటించి ఆరోగ్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రతీరోజు ఇంటింటి తనిఖీలు చేసి ప్రజల బాగోగుల గురించి ఆరా తీయాలన్నారు.

సర్వాంగ సుందరం...

సరస్వతీ నిలయం

నాడు ప్రభుత్వ పాఠశాల అంటే శిథిలమైన భవనం, పెచ్చులూడి పడే శ్లాబ్‌లు, పగిలిపోయిన గచ్చు(ఫ్లోర్), వేసవిలో ఉక్కబోత, నేల మీద, చెట్లు కింద కూర్చుని విద్యార్థుల చదువులు, చాలీచాలని తరగతి గదుల్లేక ఇబ్బందులు ఉండేవి. తాగునీరు కరువు, మరుగుదొడ్లు లేవు. ఇలా చెప్పుకుంటే ప్రభుత్వ పాఠశాలల్లో అన్నీ సమస్యలే.

నేడు కార్పొరేట్ విద్యాలయాలకు దీటుగా తీర్చిదిద్దిన బడులు, అకట్టుకునే రంగులు, ఆర్వో ప్లాంట్ ద్వారా తాగునీరు, తరగతి గదుల్లో ఫ్యాన్లు, ఇంటి కంటే మెరుగైన మరుగుదొడ్లు, విశాలమైన తరగతి గదులు, పాఠశాలకు రక్షణ గోడ... ఇలా అనేక సౌకర్యాలు కల్పించారు.



ఆకర్షణీయంగా ఉన్న రావిచెంద్రి పాఠశాల భవనాలు (నేడు)

ఎల్.ఎన్.పేట మండలంలో ప్రభుత్వ పాఠశాలలు	47
ప్రాథమిక పాఠశాలలు	33
ప్రాథమికోన్న పాఠశాలలు	08
జెడ్పీ ఉన్నత పాఠశాలలు:	05
మొత్తం విద్యార్థులు	2,360
కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం	01
నాడు–నేడు ఫేజ్–1లో ఎంపిక చేసిన పాఠశాలలు	16
ప్రభుత్వం మంజూరు చేసిన నిధులు	రూ.3.04 కోట్లు
పనులు కోసం ఖర్చు చేసిన నిధులు	రూ.3.01 కోట్లు
నాడు–నేడు ఫేజ్–2లో ఎంపిక చేసిన పాఠశాలలు	12
ప్రభుత్వం మంజూరు చేసిన నిధులు	రూ.4.33 కోట్లు
పనులు కోసం ఖర్చు చేసిన నిధులు	రూ.4.23 కోట్లు

(ఫేజ్–2 నాడు–నేడు పనులు ఇంకా జరుగుతున్నాయి)

- నాడు–నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి
- సాంకేతిక విధానంలో విద్యా బోధన
- సకల సదుపాయాలతో తీర్చిదిద్దిన పాఠశాలలు



రావిచంద్రిలో విద్యా బోధన చేస్తున్న ఉపాధ్యాయుడు



నాడు–నేడులో అభివృద్ధి చెందిన రావిచెంద్రి పాఠశాల

ఎల్.ఎన్.పేట: సర్వస్వతీ నిలయాలుగా పాఠాలు చెప్పుకునే పాఠశాలలు సర్వాంగ సుందరంగా దర్శనం ఇస్తున్నాయి. ప్రభుత్వ పాఠశాలలు నాడు–నేడుతో సరికొత్తగా తయారు అయ్యాయి. శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలలను తలదన్నేలా తీర్చిదిద్దారు. ప్రభుత్వ పాఠశాలలు, విద్యా బోధనపై విద్యార్థుల తల్లిదండ్రులకు నమ్మకం ఏర్పడేలా తయారు చేశారు. సీఎంగా జగన్‌మోహన్ రెడ్డి అధికారం చేపట్టిన తరువాత విద్యాలయాల్లో అన్ని సదుపాయాలు చోటుచేసుకున్నాయి. నేడు–నేడు కార్యక్రమం ద్వారా అదనపు భవనాలు, తరగతి గదులు నిర్మించారు. గదులకు రిపేర్లు, ఆకర్షణీయంగా రంగులు, గోడలపై రకరకాల బొమ్మలు, విద్యార్థులు కూర్చొనేందుకు బెంచీలు, గ్రీన్ బోర్డులు, పాఠశాలకు రక్షణ గోడ, సిబ్బంది కోసం ప్రత్యేక పర్నీచర్, అధునాతంగా మరుగుదొడ్లు, తరగతి గదుల్లో ఫ్యాన్లు, సాంకేతిక బోధనకోసం ఎల్ఈడీ టీవీలు... ఇలా నాడు–నేడు పనులతో ఎంతో అభివృద్ధి చేశారు.

ఎన్నికల ఏర్పాట్లు పక్కాగా చేపట్టాలి



ఎల్.ఎన్.పేట: అధికారులకు సూచనలిస్తున్న కలెక్టర్ మనజీర్ జిలానీ సమూన్



హిరమండలం: పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ మనజీర్ జిలానీ సమూన్

- కలెక్టర్ మనజీర్ జిలానీ సమూన్

ఎల్.ఎన్.పేట: రానున్న సార్వత్రిక ఎన్నికలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లును పక్కాగా చేపట్టాలని మండల స్థాయి అధికారులకు జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సమూన్ ఆదేశించారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఎన్నికలకు సంబంధించిన ఏర్పాట్లును సోమవారం పరిశీలించారు. మండలంలోని పోలింగ్ కేంద్రాలు, మొత్తం ఓటర్లు, పోలింగ్ కేంద్రాల వద్ద కల్పించాల్సిన సదుపాయాలు, ఎన్నికల రూట్‌లు, మైక్రో పరిశీలకులు వంటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఓటర్లు స్వేచ్ఛగా ఓటు వేసుకునేందుకు వీలు కల్పించే బాధ్యత అధికారులందరిపై ఉందన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలోనూ తాగునీరు, మరుగుదొడ్లు, రనింగ్ వాటర్, విద్యుత్‌తోపాటు దివ్యాంగులు, వృద్ధులు ఓటు వేసేందుకు ర్యాంప్‌లు నిర్మించాలన్నారు. తహసీల్దారు ఎస్.రాణి అమ్మాజీ, ఆర్ఐ గవరయ్య ఉన్నారు.

పోలింగ్ కేంద్రం పరిశీలన

హిరమండలం: పాతహిరమండలం పోలింగ్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సమూన్ సోమవారం సందర్శించారు. కేంద్రంలోని సౌకర్యాలను పరిశీలించారు. మండలంలోని పోలింగ్ కేంద్రాల వివరాలు, ఎన్నికల జరిగేతీరు, పోలింగ్ నమోదు, మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్‌ను తహసీల్దార్ బి.సుదాకర్‌కు అడిగి తెలుసుకున్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

పొందూరు: మండలంలోని వావిలపల్లిపేటలో ఏపీ మోడల్ స్కూల్‌లో 2024–25 విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియెట్ ప్రథమ సంవత్సరం ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, ఎంఈసీ గ్రూపుల్లో చేరేందుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని ప్రిన్సిపాల్ హెచ్.ప్రభాకర్ సోమవారం తెలిపారు. ఈ నెల 26 నుంచి మే 5వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు రూ.150లు, ఓసీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ విద్యార్థులు రూ.200 రుసుం చెల్లించాలన్నారు. దరఖాస్తు కాపీ డాక్యుమెంట్‌ను వావిలపల్లిపేట మోడల్ స్కూల్‌కు అందించాలన్నారు.

చికిత్స పొందుతూ వృద్ధురాలి మృతి



పద్మావతి (ఫైల్)

హిరమండలం: స్థానిక మోణంగి వీధికి చెందిన టంకాల పద్మావతి (66) గత కొన్నేళ్లుగా అనారోగ్యంతో బాధపడుతూ ఈ నెల 19న గడ్డి మందు తాగి అనారోగ్యానికి గురయ్యారు. జిల్లా కేంద్ర ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందినట్లు ఎస్సై జి.నారాయణస్వామి సోమవారం తెలిపారు. మృతిరాలి కుమారుడు రామకృష్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు హెడ్ కానిస్టేబుల్ బి.హెచ్.రమణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

భక్తులకు ప్రసాదం పంపిణీ

ఆమదాలవలస రూరల్: మండలంలోని గాజులకొల్లివలస గ్రామం సమీపంలో గల సంగమేశ్వర ఆలయం వద్ద సోమవారం భక్తులకు ప్రసాదం పంపిణీ కార్యక్రమాన్ని సైకత శిల్పి గేదెల హరికృష్ణ చేపట్టారు. ప్రతీ సోమవారం భక్తుల సహకారంతో ప్రసాద పంపిణీ కార్యక్రమాన్ని ఆలయం వద్ద ఉంటుందన్నారు. ఈ వారం మూల శ్రీనివాస సత్యనారాయణ నాయుడు సహకారంతో పంపిణీ చేయడం జరిగిందన్నారు. ప్రసాదం పంపిణీ కార్యక్రమానికి భక్తులు సహకరించాలని కోరారు.

వైఎస్సార్‌సీపీ విజయమే లక్ష్యం



సారవకోట: మాట్లాడుతున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్

- నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్

సారవకోట: ఈ నెల 27 నుంచి చేపట్టనున్న ఎన్నికల ప్రచారానికి ప్రతి ఒక్కరూ సిద్ధం కావాలని నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ కార్యకర్తలకు సూచించారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 28న సారవకోట మండలంలో ప్రచారాన్ని చేపట్టనున్నామన్నారు. పార్టీ విజయమే లక్ష్యంగా పనిచేయాలన్నారు. పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు వరుదు వంశీకృష్ణ, వైస్ ఎంపీపీ గుణుపురం రామారావు, సర్పంచ్‌లు శంకరబాబు, బాడాన కృష్ణారావు, ఇసై షణ్ముఖరావు, బాబూరావు, పార్టీ నాయకులు, యాళ్ల శ్యామసుందరరావు, పల్లి కృష్ణారావు, కోరాడ అప్పయ్య, రావాడ శ్రీనివాసరావు, శలపాక శ్రీనివాసరావు, మెండ వైకుంఠరావు, గొర్లె ఢిల్లీరావు, కింజరాపు ధర్మారావు, వెలమల సింహాచలం, నిక్కు రాజశేఖర్, మెండ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారానికి సిద్ధం కావాలి

పోలాకి: ఈ నెల 27 నుంచి నరసన్నపేట నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ ప్రచారం ప్రారంభిస్తారని పార్టీ బీసీసెల్ జోనల్ ఇన్‌చార్జి, జెడ్పీటీసీ సభ్యుడు డాక్టర్ ధర్మాన కృష్ణచైతన్య తెలిపారు. పోలాకి మండలం వెదుళ్లవలసలో డీసీసీబీ చైర్మన్ కరిమి రాజేశ్వరరావు నివాసంలో సోమవారం సంసిద్ధత సమావేశం నిర్వహించారు. 27వ తేదీ ఉదయం రాళ్లపాడు ఆంజనేయస్వామి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి బొద్దాం పంచాయతీ లోని బొద్దాం, వనవిష్ణుపురం, మిరబ్బిల్లిపేట, ఇలపండపేట గ్రామాల్లో ప్రచారం నిర్వహిస్తారన్నారు. పూర్తి షెడ్యూల్‌ను సైతం కృష్ణచైతన్య వెల్లడించారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. టీడీపీ నాయకుల పచ్చ ప్రచారాన్ని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. డీసీసీబీ చైర్మన్ కరిమి రాజేశ్వరరావు మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో పార్టీ విజయంలో పోలాకి మండలం ప్రత్యేకతను మరోసారి చాటిచెప్పాలన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు కణితి కృష్ణారావు, ఏఎంసీ చైర్మన్ దుంపల భాస్కరరావు, మండల పరిషత్ సలహాదారుడు ముద్దాడ బైరాగినాయుడు, పార్టీ నాయకులు ధర్మాన లక్ష్మణదాస్, కోట అప్పారావు, కలగదండు తాతారావు, రెంటికోట త్రినాథరావు, లండ యర్రయ్య, కల్లేపల్లి లక్ష్మణరావు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

మేం సిద్ధం.. మా బూత్ సిద్ధం

నరసన్నపేట: రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న ధర్మాన కృష్ణదాస్‌ను, శ్రీకాకుళం ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పేరాడ తిలక్‌ను గెలిపించేందుకు మేం సిద్ధంగా ఉన్నామని మండలం పారశెల్లి వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు అన్నారు. మేం సిద్ధం.. మా బూత్ సిద్ధం కార్యక్రమంలో భాగంగా ఎంపీపీ ఆరంగి మురళి ఆధ్వర్యంలో మండల కమిటీ సభ్యులతో పారశెల్లిలో సోమవారం సమీక్ష నిర్వహించారు. కార్యకర్తలు అందరూ ఐక్యంగా ఉన్నారని గ్రామంలో మెజార్టీ వచ్చేలా పనిచేస్తామన్నారు. సమన్వయంతో పనిచేయాలని ఎంపీపీ మురళి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు చింతు రామారావు కోరారు. పార్టీ నాయకులు సురంగి నర్సింగరావు, అప్పన్న, పాగోటి గోవిందరావు, బగ్గు రమణయ్య, ఎంపీటీసీ పంగ శ్రీరాములు, పారశెల్లి వైఎస్సార్‌సీపీ నాయకులు అప్పన్న, బైరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.



నరసన్నపేట: పారశెల్లి వైఎస్సార్‌సీపీ నాయకులు, మండల కమిటీ ప్రతినిధులు



పోలాకి: మాట్లాడుతున్న డాక్టర్ ధర్మాన కృష్ణచైతన్య

అభివృద్ధి చేశాం..

ఆదరించండి



పొందూరు: ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

- స్పీకర్ తమ్మినేని సీతారాం



బూర్జ: ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న చిరంజీవినాగ్

పొందూరు: పల్లెలను అభివృద్ధి చేశాం.. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని స్పీకర్ తమ్మినేని సీతారాం కోరారు. పొందూరు పంచాయతీలోని వివిధ వీధుల్లో ఎన్నికల ప్రచారాన్ని సోమవారం నిర్వహించారు. సంక్షేమ పథకాలను ఇంటింటికీ అందించామని, మరోసారి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని సీఎంగా ఎన్నుకొని మరింత సంతోషంగా ప్రజలు ఉండాలని కోరారు. ఆమదాలవలస నియోజకవర్గం ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న తనకు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. రాష్ట్ర కాళింగ కార్పొరేషన్ చైర్మన్ దుంపల రామారావు (లక్ష్మణరావు), జెడ్పీటీసీ సభ్యుడు లోలుగు కాంతారావు, పీఏసీఎస్ అధ్యక్షుడు కొంచాడ రమణమూర్తి, దువ్వాడ ప్రసాదరావు, కిల్లాన సూర్యారావు, బాడాన సునీల్ కుమార్, పార్టీ రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి బండారు జైప్రతాప్‌కుమార్, గుడ్ల మోహన్, పప్పల రాధాకృష్ణ, మొకర శంకర్, అనకాపల్లి గోవింద, వడగ పద్మావతి, రాజగోపాల్, కూన కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

బూర్జ: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఆమదాలవలస నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాంను, శ్రీకాకుళం ఏపీ అభ్యర్థి పేరాడ తిలక్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పార్టీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవి నాగ్ కోరారు. మండలంలోని తమ్మినాయుడుపేటలో సోమవారం ఎన్నికల ప్రసారం చేపట్టారు. మండల నాయుకులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని కోరారు. మండల ప్రత్యేక ఆహ్వానితుడు కర్నేన నాగేశ్వరరావు, పార్టీ మండల అధ్యక్షుడు, ఏపీ టిడ్కో డైరెక్టర్ ఖండాపు గోవిందరావు, వైస్ ఎంపీపీలు బుడుమూరు సూర్యారావు, కరణం కృష్ణమూర్తినాయుడు, ఏఎంసీ మాజీ చైర్మన్, మండల కన్వీనర్ల కో ఆర్డినేటర్ గుమ్మడి రాంబాబు, స్థానిక సర్పంచ్ మూడడ్ల సు . దీప్త, పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే సంక్షేమ విప్లవం

కొత్తూరు: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనతోనే రాష్టంలో సంక్షేమ విప్లవం వచ్చిందని ఎమ్మెల్యే రెడ్డి శాంత తనయుడు, వైఎస్సార్‌సీపీ నాయకుడు రెడ్డి ఓంశ్రీకృష్ణ అన్నారు. మండలంలోని కడుము, కడుము కాలనీ, గొట్టభద్ర కాలనీ, బలద కానీ, బలద, కైశల్యాపురం గ్రామాల్లో మేం సిద్ధం– మా బూత్ సిద్ధం కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ఈ ఐదేళ్లల్లో సీఎం జగన్ అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి పాతపట్నం నియోజవర్గం ఎమ్మెల్యేగా రెడ్డి శాంతిని, శ్రీకాకుళం ఎంపీగా పేరాడ తిలక్‌ను గెలిపించాలని కోరారు. పీఏసీఎస్ చైర్మన్ చింతాడ సూర్యనారాయణ, పార్టీ మండల కన్వీనర్ సారిపల్లి ప్రసాదరావు, జిల్లా కార్యదర్శి బూర్లె శ్రీనివాసరావు, కడుము సర్పంచ్ గుజ్జ రామారావు, వి.సంజీవరావు, అప్పల స్వామి, పార్టీ నాయకులు కలమట రమేష్‌బాబు, సారిపల్లి హరీష్, గ్రామ సచివాలయం మండల కన్వీనర్ గండివలస ఆనందరావు, జిల్లా ప్రచార కార్యదర్శి పంకజదాస్, ఎంపీటీసీ సభ్యుడు వనుము లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు

మళ్లీ జగనన్నను ఆశీర్వదించండి



కొరసవాడలో ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న రెడ్డి శ్రావణ్

పాతపట్నం: ప్రజల సంక్షేమమే ధ్యేయంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన అందించారని, మళ్లీ సీఎంగా ఆశీర్వదించాలని ఎమ్మెల్యే రెడ్డి శాంతి తనయుడు, వైఎస్సార్‌సీపీ నాయకుడు రెడ్డి శ్రావణ్ కుమార్ ప్రజలను కోరారు. మండలంలోని కొరసవాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో సోమవారం మార్నింగ్ చేసిన వారితోపాటు కొరసవాడ ప్రధాన రహదారిపై కలిసిన వారితో వైఎస్సార్‌సీపీకి మద్దతు ఇవ్వాలని, ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని అభ్యర్థించారు. పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతికి గెలిపించాలని కోరారు. మండల సచివాలయ కన్వీనర్ వై.సూర్యం, పార్టీ నాయకులు ఏఎంసీ వైస్ చైర్మన్ ఎం.తాతయ్య, రామకృష్ణ, పార్వతీశం, లక్ష్మీనారాయణ, జగదీశ్వరరావు, గంగధర్, ఉమా, తదితరులు పాల్గొన్నారు.



కొత్తూరు: కడుము గ్రామస్తులతో రెడ్డి ఓం శ్రీకృష్ణ, పార్టీ నాయకులు

వైభవంగా చక్రతీర్థ స్నానాలు

కొత్తూరు: అయ్యప్ప స్వామి జన్మదినం వేడుకలు సందర్భంగా సోమవారం స్థానిక అయ్యప్ప స్వామి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. మూడు రోజులపాటు పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపట్టారు. చివరిరోజు స్వామివారి ఉత్సవ మూర్తులకు తీరువీధి నిర్వహించారు. హరిదాస్ చెరువులో వందలాది భక్తులతో చక్రతీర్థ స్నానాలు చేపట్టారు. ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు గురుస్వామి పిన్నింటి ప్రసాదరావు గురుస్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.



చక్రతీర్థ స్నానాలు చేస్తున్న భక్తులు

ఓటు హక్కుపై అవగాహన

హిరమండలం: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించాలని తహసీల్దార్ బి.సుధాకర్ సూచించారు. స్వీప్ (సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎల్క్టోల్ పార్టిసిపేషన్) కార్యక్రమంలో భాగంగా మేజర్ పంచాయతీ హిరమండలం మెండ వీధిలో మహిళలతో సోమవారం ర్యాలీ నిర్వహించారు. ప్రజాస్వామ్యంలో ఓటు విలువ చాలా కీలకమన్నారు. రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



ఓటు వినియోగంపై అవగాహన కల్పిస్తున్న తహసీల్దార్

● ఆనందాల హోలీ



కొత్తూరు: కొత్తూరులో రంగులు చల్లుకుంటున్న చిన్నారులు

హోలీని గ్రామాల్లో సందడిగా నిర్వహించారు. చిన్నారులు, యువకులు ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుని సందడి చేశారు. డోలా పౌర్ణమి సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. –సాక్షి నెట్‌వర్క్



సారవకోట: సారవకోటలో హోలీ ఆడుతున్న చిన్నారులు



ఆమదాలవలస: పట్టణంలో సందడిగా హోలీ పండగను నిర్వహిస్తున్న మార్వాడీలు



నరసన్నపేట: షటిల్ ప్లే గ్రౌండ్ వద్ద సందడి చేస్తున్న ప్లేయర్స్